WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguiyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం

విలేఖర్లు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు
నియోజకవర్గాలు మండలాల వారీగా
"తెలుగుజ్యోతి" జాతీయ దినపత్రిక కు
రిపోర్టర్లు కావలెను
ఎటువంటి యాడ్ టార్గెట్లు లేవు,
క్యాలెండర్ టార్గెట్లు లేవు,
9700959506
www.telugujyothinews. com

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 సంచిక:294 ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ పేజీలు:04 తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ శనివారం 14-03-2026 వెల రూ.4.00

## వారిని అంతం చేస్తున్నా

**ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక**

- ఇప్పటికే ఇరాన్ నౌకాదళం కనుమరుగైందన్న ట్రంప్
- వైమానికదళం కూడా ఉండబోదని హెచ్చరిక
- క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయన్న ట్రంప్



2

## వంటగ్యాస్ కొరత ల ఆందోళనలు..

- వంటగ్యాస్ గురించి ఆందోళన అవసరం లేదన్న కేంద్ర ప్రభుత్వం
- అవసరం లేకపోయినా ఆందోళనలతో బుక చేయవద్దని సూచన
- ఎల్పీజీ ఉత్పత్తిని సుమారు 30 శాతం పెంచామన్న కేంద్రం

2





2

## గ్యాస్ కొరత లేదు.. వదంతులు నమ్మొద్దు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలుగుజ్యోతి,హైదరాబాద్

తెలంగాణలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందంటూ వస్తున్న వదంతులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. గ్యాస్ కొరతపై నెలకొన్న అపోహల నేపథ్యంలో మంత్రి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల



## మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు..


2

**పేదలను దెబ్బతీస్తే మాత్రం పోరాటమే: రాంచందర్ రావు**

తెలుగుజ్యోతి,హైదరాబాద్

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మూసీ నది శుద్ధికి లేదా అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో పేద,

## దేశరైతులను ఆదుకోవడానికి కృషి చేస్తున్నాం



- అసోంలో ప్రధాని మోదీ పర్యటన
- పీఎం కిసాన్ నిధులు రిలీజ్
- ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించిన మోదీ

### కాంగ్రెస్ మాత్రం అసత్య ప్రచారాలకే పరిమితం: మోదీ

2

తెలుగుజ్యోతి,డెస్క్

ఎన్డీఏ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి, దేశం స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ మరోసారి దేశం పట్ల తమ నిబద్ధత లోపాన్ని ప్రదర్శించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. యుద్ధాల వల్ల తలెత్తిన సంక్షోభ సమయాల్లో కూడా కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని, అసత్యాలను ప్రచారం చేయడానికే పరిమితమైందని విమర్శించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు.



## గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే బాధ్యత

### సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు: పొన్నం ప్రభాకర్

2

- గ్యాస్, పెట్రోల్ సరఫరాను కేంద్రం తక్షణమే మెరుగుపరచాలన్న పొన్నం
- ఈ కొరతపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్
- మూసీ ప్రాజెక్టుపై తుషార్ గాంధీకి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని వ్యాఖ్య

తెలుగుజ్యోతి,హైదరాబాద్

ప్రస్తుతం నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు.దేశంలో నెలకొన్న గ్యాస్, పెట్రోల్ కొరతకు కేంద్రానిదే పూర్తి బాధ్యతని, అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో కేంద్రం తక్షణమే స్పందించి సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి


## ఏపీ టెన్త్ విద్యార్థులకు ఊరట..

### నిమిషం నిబంధన ఎత్తివేత

2

తెలుగుజ్యోతి,అమరావతి

ఏపీలో పదో తరగతి పరీక్షలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 6,40,916 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వీరి కోసం 3,415 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది విద్యార్థుల సౌకర్యార్థం



## నేటి నుంచే పదో తరగతి పరీక్షలు

*అరగంట ముందే సెంటర్‌కు చేరుకోండి*

- నేటి నుంచి పది పరీక్షలు
- ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం
- కేంద్రంలోకి 9.35 వరకు అనుమతి
- పరీక్షా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో విద్యార్థులు ముందుగానే తెలుసుకోవాలని అధికారుల సూచనలు

2



## హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు

తెలుగుజ్యోతి,హైదరాబాద్

మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ (తిప్పిరి తిరుపతి) లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఆయుధాలను వదిలేసి ఆయన జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. ఆయన ఈరోజు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిడ్మా లొంగిపోతానని చెప్పినప్పుడు తాము వారించామని, అయితే పోలీసుల ట్రాప్‌లో పడి ఆయన ప్రాణాలు కోల్పోయారని దేవ్‌జీ అన్నారు. హిడ్మాది వంద శాతం బూటకపు ఎన్‌కౌంటర్ అని, ఆయనను చిత్రహింసలకు గురిచేసి

2



## గజ్వేల్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు..

2

**కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు**

## రాజ్యాంగం ప్రజల గొంతుక

- గాడ్సే, వీర్‌సావర్కర్‌ది కాదు
- సంవిధాన్ సమ్మేళన్ కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- కేంద్రంపై విమర్శలు

2



ALL ARE CONTINUE 2 PAGE

## వంటగ్యాస్ కొరత ల
# ఆందోళనలు..

మొదటి పేజీ రువాయి

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశంలో వంట గ్యాస్ కొరత ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ముమ్ముందు ధర మరింత పెరుగుతుందనే ఆందోళనతో గృహ వినియోగదారులు గ్యాస్‌ను కొనుగోలు చేయడానికి బారులు తీరుతున్నారు. అసలు, గ్యాస్ దొరుకుతుందా, లేదా అనే భయాలు కూడా ప్రజల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పందించింది. వంటగ్యాస్ గురించి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది.అవసరం లేకపోయినా ఆందోళనలతో బుక్ చేయవద్దని సూచించింది. దేశంలో గృహ అవసరాలకు తగిన వంటగ్యాస్ అందుబాటులో ఉందని వెల్లడించింది. ఉత్పత్తిని పెంచాలని కంపెనీలను కూడా ఆదేశించినట్లు తెలిపింది. ఈ మేరకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతశర్మ మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత లేకుండా ఉండేందుకు ఎల్పీజీ ఉత్పత్తిని సుమారు 30 శాతం పెంచినట్లు తెలిపారు.చమురుశుద్ధి కర్మాగారాలలో తగినంత ముడిచమురు నిల్వలు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని అన్నారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని అన్నారు. దేశంలో, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని ఆందోళన అవసరం లేదని కేంద్రం రెండు రోజుల క్రితం కూడా ప్రకటించింది.

## గ్యాస్, పెట్రోల్ కొరతకు
# కేంద్రానిదే బాధ్యత

మొదటి పేజీ రువాయి

సంజయ్‌లు ఈ కొరతపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, వారు తమ బాధ్యతను విస్మరిస్తున్నారని విమర్శించారు.మూసీ నదిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విజన్ ఉందని, ఈ ప్రాజెక్టుపై ఉన్న అన్ని అనుమానాలను పీపీటీ ద్వారా నివృత్తి చేస్తామని తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని నిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేస్తుందని, వారిని ఇబ్బంది పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ మనవడు తుషార్ గాంధీకి మూసీ ప్రాజెక్టుపై ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని, అందుకే ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.బీజేపీకి రాష్ట్రంలో ఒక అజెండా, దేశంలో మరో అజెండా ఉందని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశం అనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని, దీనిపై అనవసర రాద్ధాంతం చేయవద్దని సూచించారు.

# ఏపీ టెన్త్ విద్యార్థులకు ఊరట..

మొదటి పేజీ రువాయి

ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్, ఉచిత బస్సు ప్రయాణం, నిమిషం నిబంధన సడలింపు వంటివి వీటిలో ప్రధానమైనవి.పట్టణ, నగర ప్రాంతాల్లోని విద్యార్థులు పరీక్షా కేంద్రాలను గుర్తించడంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు, ఈసారి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. మొబైల్ ఫోన్‌తో ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా గూగుల్ మ్యాప్స్ సహాయంతో సులభంగా సెంటర్‌కు చేరుకోవచ్చు. అంతేకాకుండా విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ను చూపించి ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రానికి, తిరిగి ఇంటికి ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఈ సౌకర్యం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడనుంది.ప్రతి రోజూ ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుంచే పరీక్షా కేంద్ర ప్రాంగణంలోకి అనుమతిస్తారు. ఈ ఏడాది విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు 'నిమిషం నిబంధన'ను కూడా సడలించారు. ప్రత్యేక పరిస్థితుల్లో పరీక్ష ప్రారంభమైన అరగంట తర్వాత కూడా విద్యార్థులను అనుమతిస్తామని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు సన్నద్ధమయ్యేందుకు వీలుగా రెండు పరీక్షల మధ్య సెలవులు ఉండేలా టైం టేబుల్‌ను రూపొందించారు.పరీక్షల నిర్వహణతో పాటే జవాబు పత్రాల మూల్యాంకనానికి కూడా అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగుతుంది. ఇందుకోసం 26 జిల్లాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి మార్కుల లెక్కింపులో పొరపాట్లకు తావివ్వకుండా ఉండేందుకు, ట్యాబ్లెట్లలో మార్కులను నమోదు చేసే నూతన విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు రోజుకు 40 జవాబు పత్రాలను మాత్రమే మూల్యాంకనం చేసేలా నిబంధన విధించారు.

## గ్యాస్ కొరత లేదు..
# వదంతులు నమ్మొద్దు

మొదటి పేజీ రువాయి

ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిపై మంత్రి కూలంకషంగా సమీక్షించారు. ప్రజల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లకు సరిపడా గ్యాస్ సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.

## వారిని
# అంతం చేస్తున్నా

మొదటి పేజీ రువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా అధ్యక్షుడిగా వారిని అంతం చేస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. మతిచెడిన నేతలకు ఈరోజు ఏం జరుగుతుందో మీరే చూస్తారని అన్నారు. ఇరాన్ నౌకాదళం ఇప్పటికే కనుమరుగయ్యిందని, ఇక వైమానిక దళం కూడా ఉండదని హెచ్చరించారు. క్షిపణులు, డ్రోన్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని ఆయన అన్నారు.ఇప్పటికే వారి నాయకులు తుడిచిపెట్టుకుపోయారని అన్నారు. అక్కడి పాలకులు 47 ఏళ్ళుగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. అందుకే అగ్రరాజ్యం అధ్యక్షుడిగా వారి అంతు చూస్తున్నానని ట్రంప్ అన్నారు.ఇదిలా ఉండగా, అమెరికాకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో కుప్పకూలింది. ఈ ఘటనలో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఘటనకు దారి తీసిన చర్యలపై దర్యాప్తు చేస్తున్నామని అమెరికా మిలిటరీ సెంట్రల్ కమాండ్ తెలిపింది.

## మూసీ ప్రాజెక్టుకు
# బీజేపీ వ్యతిరేకం కాదు..

మొదటి పేజీ రువాయి

మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలకు కౌంటర్‌గా మాట్లాడిన ఆయన, మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోందని తెలిపారు. అయితే, 'గాంధీ సరోవర్' వంటి ప్రాజెక్టుల కోసం మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదని, ఇళ్లకు నష్టం కలగకుండానే నదిని శుద్ధి చేయవచ్చని ఆయన సూచించారు.గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ఉదాహరణగా తీసుకునే వారు, అక్కడ నరేంద్ర మోదీ అనుసరించిన విధానాలను గమనించాలని రాంచందర్ రావు హితవు పలికారు. అక్కడ సుమారు 4 వేల కుటుంబాలకు ముందుగా పునరావాసం కల్పించి, ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టారని గుర్తుచేశారు. ప్రజల జీవితాలను దెబ్బతీయకుండా చేసేదే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గాంధీ విగ్రహాన్ని ఎంత ఎత్తులో నిర్మించినా తమకు అభ్యంతరం లేదని, కానీ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం పోరాటం తప్పదని హెచ్చరించారు.మరోవైపు, దేశంలో ఇంధన కొరతపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన బాధ్యతారాహిత్యంగా అభివర్ణించారు. అంతర్జాతీయంగా యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ ఇప్పటికే సంబంధిత దేశాలతో మాట్లాడి చమురు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. భారతదేశం కేవలం ఒక ప్రాంతంపైనే ఆధారపడదని, 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచి వస్తుందని చెప్పారు. రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని, కానీ గ్యాస్, పెట్రోల్ కొరత మాత్రం ఉండదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చిందని, ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

# హిడ్మాను చిత్రహింసలకు గురి చేసి చంపేశారు

మొదటి పేజీ రువాయి

చంపేశారని ఆయన ఆరోపించారు. 'ఆపరేషన్ కగార్' సమయంలో బస్వరాజు చేసిన విజ్ఞప్తిని కేంద్రం పట్టించుకోకపోవడం వల్లే ప్రతిఘటన అనివార్యమైందని, ఆ పోరాటంలోనే బస్వరాజును కోల్పోయామని వెల్లడించారు.మరోవైపు, అగ్రనేత గణపతి గురించి స్పందిస్తూ.. 2023లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఆయనను చివరిసారిగా చూశానని, ఆ తర్వాత ఆయనతో సంబంధాలు లేవని దేవ్‌జీ స్పష్టం చేశారు. సమాజంలో దోపిడీ రూపం మార్చుకుందే తప్ప తొలగిపోలేదని... దోపిడీ ఉన్నంత కాలం ఉద్యమం కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మావోయిస్టు పార్టీపై నిషేధాన్ని ఎత్తివేసి, జైళ్లలో ఉన్న వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ పదవుల కోసం తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని, చట్టం పరిధిలోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడతానని దేవ్‌జీ ప్రకటించారు.

# దేశరైతులను ఆదుకోవడానికి కృషి చేస్తున్నాం

మొదటి పేజీ రువాయి

అర్హులైన 9.3 కోట్లకు పైగా రైతులకు పీఎం కిసాన్ పథకం కింద 22వ విడత నిధులను విడుదల చేశారు.టీ తోట కార్మికులకు భూమి హక్కులను అందించడం ద్వారా అసోంలోని ఎన్డీఏ సర్కార్ ఆ సమాజానికి జరిగిన చారిత్రక అన్యాయాన్ని అంతం చేస్తోందని మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసోంలో అధికారంలో ఉన్నప్పుడు టీ తోట కార్మికులను ఎప్పుడూ పట్టించుకోలేదని ఆరోపించారు. భారత్‌ను దశాబ్దాలుగా విదేశాలపై ఆధారపడేలా కాంగ్రెస్ చేసిందని, కానీ ఎన్డీఏ ప్రభుత్వం దానిని క్రమంగా మార్చిందని వెల్లడించారు.

## నేటి నుంచే
# పదో తరగతి పరీక్షలు

మొదటి పేజీ రువాయి

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలకు కనీసం అరగంట ముందుగానే చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీన ముగియనున్నాయి. ప్రతి సంవత్సరం కనీసం 10 శాతం మంది విద్యార్థులు పరీక్ష ప్రారంభం అయ్యే చివరి ఐదు నిమిషాల్లో పరీక్షా కేంద్రానికి చేరుకుంటున్నారని ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే సకాలంలో కేంద్రానికి చేరుకుంటామో లేదో అనే ఆందోళన వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తోందని, ఈ ఒత్తిడి వల్ల రాస్తున్న పరీక్షపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.

**తల్లిదండ్రులు తగిన చర్యలు తీసుకోవాలి**

ఇలాంటి పరిస్థితులను నివారించడానికి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం 30 నిమిషాల ముందుగానే చేరుకునేలా తల్లిదండ్రులు తగిన చర్యలు తీసుకోవాలని బోర్డు డైరెక్టర్ పి.వి.శ్రీహరి విజ్ఞప్తి చేశారు. పరీక్ష ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. అయితే విద్యార్థులను ఉదయం 9:35 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని అధికారులు తెలిపారు. పరీక్షకు కనీసం ఒక రోజు ముందుగానే విద్యార్థులు తమ పరీక్షా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవాలని సూచించారు.ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ పద్ధతిని పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అంతేకాకుండా పరీక్షల్లో ఎటువంటి కాపీయింగ్ జరగకుండా ఉండటానికి 144 ఫ్లయింగ్ స్క్వాడ్లను, వాటితో పాటు సిట్టింగ్ స్క్వాడ్లను కూడా నియమించినట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పాఠశాల విద్యాశాఖ పేర్కొంది.

**రాష్ట్రంలో మొత్తం పరీక్షా కేంద్రాలు: 2,676**
ప్రభుత్వ పాఠశాలలు: 1,562
ప్రైవేటు పాఠశాలలు: 1,094
**పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు (రెగ్యులర్): 517,727**
బాలురు: 260,916
బాలికలు: 256,811ల
**గతంలో ఉత్తీర్ణులు కానివారు: 10,512**
బాలురు: 7,038
బాలికలు: 3,474
**మొత్తం పాఠశాలలు: 11,674**
ప్రభుత్వ: 6,386
ప్రైవేటు: 5,288

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే**

పదో తరగతి పరీక్షలు మార్చి 14వ తేదీ నుంచి మొదలవ్వనున్నాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభమై, మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతుంది. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. ఏ రోజు ఏ పరీక్ష ఉందనే పూర్తి వివరాలు మీ కోసం
మార్చి 14వ తేదీన ప్రథమ భాషా పరీక్ష
మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష
మార్చి 23 థర్డ్ లాంగ్వేజ్
మార్చి 28 గణితం
ఏప్రిల్ 2 సైన్సు పార్ట్-1 ఫిజిక్స్
ఏప్రిల్ 7 బయాలజీ
ఏప్రిల్ 13 సాంఘిక శాస్త్రం పరీక్ష
ఏప్రిల్ 15 ఒకేషనల్ కోర్సు (వృత్తివిద్యా కోర్సు)
పేపర్-1 భాషా పరీక్ష
ఏప్రిల్ 16 ఒకేషనల్ కోర్సు (వృత్తి విద్యా కోర్సు)
పేపర్-2 లాంగ్వేజ్ పరీక్ష

**పరీక్షల సమయంలో ఇలా చేయండి**

పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఇప్పటివరకు చదివిన పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకోవాలి. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీ ఉపాధ్యాయులను అడిగి వాటిని నివృత్తి చేసుకోవాలి. గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను చూసి దానిపై సాధన కూడా చేయాలి. పరీక్షకు ఒక రోజు ముందే మీ పరీక్షా కేంద్రం ఎక్కడ ఉందో చూసుకోవడం మంచిది. లేకపోతే చివరి నిమిషంలో ఆందోళనకు గురయ్యే అవకాశం ఉంది. మీకు బాగా తెలిసిన ప్రశ్నలకు ముందుగా సమాధానం ఇవ్వడం ఉత్తమం. పరీక్షల సమయంలో తేలికపాటి ఆహారాన్ని తీసుకోవడం మంచిది. ప్రతిరోజూ తగినంత మోతాదులో నీరు తాగాలి. పరీక్షల్లో ఎలా రాస్తామో అని ఆందోళన చెందడానికి బదులుగా ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండి పరీక్షల్లో బాగా రాణించగలమని నమ్మాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రాజ్యాంగం ప్రజల గొంతుక

మొదటి పేజీ రువాయి

రాజ్యాంగం ప్రజల గొంతుకని, నాథూరామ్ గాడ్సే, వీర్ సావర్కర్‌లది కాదని లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగ సిద్ధాంతాన్ని పాటించరని ఆరోపించారు. ఉత్తర్‌ప్రదేశ్ లఖ్‌నవూలో జరిగిన సంవిధాన్ సమ్మేళన్‌లో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు."నిన్న పార్లమెంట్‌లో నేను ఎప్‌స్టీన్ అనే పదాన్ని ఉచ్చరించాను. దేశంలో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేనందున ఈ సమస్య ఇంధన భద్రతకు సంబంధించినదని చెప్పాను. దేశ ఇంధన భద్రతలో మోదీ రాజీపడ్డారు. ఇంధన భద్రతలో ఎందుకు రాజీ పడ్డారు? అని కేంద్రాన్ని ప్రశ్నించాను. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా హర్దీప్‌సింగ్ పూరీని నియమించారు. ఇది అమెరికాతో పడిన మొదటి రాజీ. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో పూరీ పేరు ఉంది. ఆయన ఎప్‌స్టీన్‌కు ఫ్రెండ్" అని రాహుల్ పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ఎప్‌స్టీన్, గౌతమ్ అదానీతో రాజీ పడడం వల్ల అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భారత్ ప్రయోజనం పొందలేకపోయిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్ర మోదీ ఇకపై భారతదేశ ప్రధాని కాదని, ఆయన అమెరికా కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. తాను నిన్న (గురువారం) పార్లమెంట్‌లో నిజాలు మాట్లాడుతుంటే, మోదీ లోక్‌సభ నుంచి వెళ్లిపోయారని అన్నారు.

# గజ్వేల్‌లోఘనంగా ఇఫ్తార్ విందు.. కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

మొదటి పేజీ రువాయి

జ్వేల్, మార్చి 13: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మదీనా మసీదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, గజ్వే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి వారు ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ముస్లిం సోదరులకు రంజాన్ అత్యంత ప్రాముఖ్యమైన మాసం. ఆకలితో అలమటించే పేదవారి కడుపు బాధ ఎలా ఉంటుందో ఈ ఉపవాస దీక్షల ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమవుతుందని' అన్నారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై స్పందిస్తూ.. 'గల్ఫ్ దేశాలలో యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక భారం విపరీతంగా పెరిగిపోతోంది. దీని వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. భవిష్యత్ లో పెట్రోల్ ధరలు పెరగడమే కాకుండా, గ్యాస్ సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. గజ్వేల్ అభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కి తీసుకుంది. కొత్త నిధులు ఇవ్వాల్సింది పోయి, ఉన్న నిధులు లాక్కోవడం దారుణం. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కట్టుబడ ఉంటామని' అన్నారు.

# కోహిర్ సబ్ స్టేషన్ను సందర్శించి రికార్డులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి టి హరీష్ రావు పాల్గొన్న ఎమ్మెల్యేలు మాణిక్ రావు చింతా ప్రభాకర్.

**12 మార్చి తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం, కోహిర్ సబ్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆయనతోపాటు పాల్గొన్న జైరాబాద్ శాసనసభ్యులు మాణిక్యరావు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్. టి. హరీష్ రావు మాజీ మంత్రి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు 24 గంటల పాటు విద్యుత్తు ఇస్తున్నట్లు అసెంబ్లీలో పేర్కొన్నారు రైతులకు కేవలం 12 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా లో సైతం పలుమార్లు ట్రిప్ అవుతుందని లైన్ బ్రేకింగ్, ఎల్ సి , పేరిట అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక రైతుల పంటలు ఎండిపోతున్నాయని విద్యుత్ సబ్ స్టేషన్ లాక్ బుక్ లో సాయంత్రం నాలుగు గంటలకు పేస్ కరెంట్ తీసేస్తే తెల్లారి మూడు గంటలకు ఇస్తున్నారని అయినా అధికారులు ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు పేర్కొనడం ఎంతవరకు సమంజసం అని హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మొత్తాన్ని మహాయంలో ఉన్న 4900 , రూపాయలు ఉన్న డిడి మొత్తాన్ని 9700 రూపాయలకు పెంచాలని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం కాదని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వంలో వేలాది కొత్త విద్యుత్ కనెక్షన్లు పెండింగ్లో ఉన్నాయని స్టోర్లలో మెటీరియల్ లేదని కాలిన ట్రాన్స్ఫార్మర్ల విషయంలో రైతులపై భారం మోపుతున్నారని లోడ్ ఎక్కువ ఉన్న చోట్ల అదనపు డి టి ఆర్, లు లేవని తెలిపారు. బ్యాంకులను ఆర్థిక వ్యవస్థలను మోసం చేయడానికి కొత్త డిస్కం లను ఏర్పాటు చేస్తున్నారని ఉన్న రెండు డిస్కం లను 55 వేల కోట్లు రూపాయలు అప్పులు చేసి నష్టాలపాలు చేసి కొత్త డిస్కాం ఏర్పాటు కోసం ప్రభుత్వము ప్రయత్నిస్తుందన్నారు. సమ్మె చేస్తున్న 19 64 7 మంది ఆర్టిజన్ లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ ల సమ్మెకు మద్దతు పలుకుతున్నామని మృతి చెందిన ఆర్టిజన్ల పిల్లల విద్యార్థులకు తగ్గట్టుగా ఉద్యోగాలు ఇవ్వాలని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.



# ఇందిరమ్మ ఇళ్లు తక్షణమే మంజూరు చేయాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం పై గళమెత్తిన శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు, దరఖాస్తుదారులు**

**కనీసం ఇందిరమ్మ ఇళ్లు కూడా ఇవ్వలేని మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది**

**2 ఏళ్లకు పైగా టైమ్ ఇచ్చి చూసాం, ఇక 6 గ్యారంటీ లు అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటాం**

**హెచ్చరించిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**





**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి మార్చ్ 13:**
ఈరోజు గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో కేసీఆర్ సారు ప్రభుత్వాలు ఇచ్చేది సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు , అల్లుడు వస్తే ఏడ పండాలే అని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తాం అంటే మేమేం తక్కువ కాదు అని ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని ఇచ్చిన హామీలు మరచి ఓట్ల కోసమే రాజకీయాలు చేస్తూ, ప్రజలను పట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిర్వహించిన బీజేపీ మహా ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారు మరియు బీజేపీ శ్రేణులు, దరఖాస్తుదారులతో కలిసి పాల్గొని ప్రభుత్వానికి చురకలు అంటించిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో కేసీఆర్ సారు ప్రభుత్వాలు ఇచ్చేది సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు , అల్లుడు వస్తే ఏడ పండాలే అని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారని , అప్పట్లో ఆర్టీఐ ద్వారా కనుక్కుంటే మన దగ్గర నుండి యాభై వేల మంది పైగా అప్లై చేసుకున్నారని, కానీ నియోజకవర్గంలో మొత్తంగా కట్టింది 350 లోపేనని, గుల్మోహర్ పార్క్ వద్ద 244 , హఫీజ్ పేట్ లో 110, కొల్లూరు లో 15,660 కట్టారు వాటిలో కూడా ఇస్తాం అన్నారని తెలుపుతూ, 750000 ఓటర్ల 10 లక్షల జనాభా ఉన్న నియోజవర్గానికి ఇచ్చింది 500 మందికి మాత్రమేనని, అవి కూడా ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కొంతమందికి ఇచ్చారని అందరికి ఇవ్వలేదని తెలియజేశారు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మరీ దారుణమని, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఇళ్లు ఇచ్చే ధ్యాసే లేదన్నారు, ఇల్లు ఇవ్వడం ఏమో గాని హైడ్రా పేరుతో పేదల ఇల్లు మాత్రం కలుస్తున్నారని మండి పడ్డారు, ప్రజాపాలన ప్రగతికి పాలన అంటే పాపం అందరూ నమ్మి ఒక్క శేరిలింగంపల్లి నుండే ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షలలో దరఖాస్తు చేసుకుంటే ఒక్కరికీ కూడా ఇచ్చిన పాపాన పోలేదని, ఇకనైనా మీరు గ్యారంటీ గా అమలుచేస్తామని 6 హామీలలో పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ సర్కారు ఇకనైనా అలసత్వం వీడాలని, లేకుంటే పెద్దఎత్తున ముట్టడి కార్యక్రమాలు చేపట్టాల్సివస్తుందని హెచ్చరించారు, అసలు కేంద్ర ప్రభుత్వం డబ్బులిస్తున్నా.. పీఎం ఆవాస్ యోజన కింద ఇళ్లు నిర్మించలేరా, అసలు ఆ నిధులు ఎటు మళ్లిస్తున్నారని ప్రశ్నించారు, తెలంగాణ రెవెన్యూ లో సగం శేరిలింగంపల్లి ప్రాంతం నుండే వస్తుందని, అయినా ఇప్పటికీ ఏక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, అభివృధి కోసం అని మా ఎమ్మెల్యే పార్టీలు మారతాడు గాని అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు, ఒక్క కొత్త హాస్పిటల్, స్కూల్ , కాలేజీ కూడా తీసుకురాలేదని, కబ్జాలు, వసూళ్లు , అవినీతి పై ఉన్న ధ్యాస ప్రజల పై , ఆరోపణలు ప్రజా సమస్యలపై లేదని, టి ఎస్ ఐ ఐ సి పేరుతో ప్రభుత్వమే ఏచ్ సి యూ భూములను వేలం వేయాలని చూస్తే ఈ ఎమ్మెల్యే ఎక్కడికి పోయిండని నిలదీశారు, ఏచ్ సి యూ భూములపై డిసెంబర్ 11 2024 నెలలో ఫ్రీ కొల్లట్రల్ కింద 400 ఎకరాలు కుదవ పెట్టి 10000 వేల కోట్లు లోన్ కూడా తీసుకుంటే ఈ మా ఎమ్మెల్యే ఎంచేస్తున్నారో , ఎంత వాటాలు వచ్చాయో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు, అప్పట్లో ప్రభుత్వ భూములు ఎవరో ప్రైవేట్ వాళ్లు కబ్జాలు చేసే వాళ్లు, కొత్త కాంగ్రెస్ పార్టీ ట్రెండ్ ఏంటంటే ప్రభుత్వమే కబ్జాలు చేయడం, హైడ్రా పేరుతో బెదిరించడమని, ప్రభుత్వం చెర నుండి విద్యార్థులు, మా బీజేపీ వాళ్ళు కొట్లాడి ఏచ్ సి యూ భూములపై ధర్నాలు చేసి ,ఫైట్ చేసి కాపాడుకున్నామని తెలిపారు, మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలన్నారని,మార్పు ప్రజలలో వీళ్లకు ఎందుకు ఓటు వేశామా అనే బాధ వచ్చిందని,6 గ్యారెంటీలను గాలికొదిలేసిన మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పి తీరుతారని, మేము 2 ఏళ్లకు పైగా టైమ్ ఇచ్చి చూసామని, మీ ప్రభుత్వ పనితీరులో ఎలాంటి మార్పు లేదని, ఇక నుండి మీరు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటామని తెలియజేస్తూ, డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతిపత్రం అందజేసి ప్రభుత్వం నుండి సరైన స్పందన రాని పక్షంలో పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, డివిజన్, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపల్ లో ఘనంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం.





**మార్చి, 13 .గుమ్మడిదల మున్సిపాలిటీ తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి.**
గుమ్మడిదల మున్సిపాలిటీ ఒకటో.1 వార్డు దాసరి గడ్డలో సీ జి ఆర్ .ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన నల్ల పోచమ్మ వారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్స వం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరువు శాసనసభ్యులు హాజరైనారు.ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. వేద మంత్రోచ్చారణ మధ్య యాగాలు హోమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గూడెం మహి పాల్ రెడ్డి, పటాన్చెరువు శాసనసభ్యులు మాట్లాడుతూ తల్లి కృపా కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు . చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీ పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలు శాంతి ఐక్యత నెలకొని ప్రజలు సుభిక్షంగా జీవించాలని కోరుకున్నారు. గుమ్మడిదల ప్రజల అభివృద్ధి సంక్షేమం చేపట్టే విధంగా మాకు నల్ల పోచమ్మ తల్లి ఆయురారోగ్యం అష్టైశ్వర్యాలు కలగజేయాలని గుమ్మడిదల మున్సిపాలిటీలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నల్ల పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

# గొర్రెల మేకల పెంపకం దారుల 3వ జిల్లా మహా సభ..


**సభ వేదిక పై ప్రసంగించిన ఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్**






**తెలుగుజ్యోతి, జనగామ మార్చ్ 13:**
తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు ఐక్యంగా ఉంటూ కుల వృత్తి అయిన గొర్రెల మేకల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్న కులభందావులకు గ్రామాల్లో అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్న గొర్రెల పెంపకం కోసం మరియు మేత కు సరియిన జాగలు వసతులు లేకున్న కూడా కుల వృత్తి నీ మరవకుండా ప్రజల అవసరాల నిమిత్తం శు భకార్యాలయకు మటన్ ఉత్పత్తి లో చేతిని అందిస్తూ తన కుటుంబా అభివృద్ధికి చేసుకుంటున్న మా గొల్ల కురుమ కులానికి ప్రభుత్వం అనేక విధాలుగా సక్సేమ పథకాలను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం సర్వేలు చేసి ప్రతి గొర్రెల కాపరికి గొర్రెల షెడ్డులు నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి జిల్లా లోని అన్ని గ్రామాల నుండి కుల పెద్దలు మరియు రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ జనగాం జిల్లా అధ్యక్షుడు సాదం రమేష్.అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులుఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పోకల శ్రీనివాస్.వార్డ్ మెంబర్ సభ్యులు దొరగోల్ల పర్వతాలు. బర్ల బాలరాజు. బశీద్ర మల్లేష్ దొరగోల్ల గట్టయ్య.కుమార్.రాజు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# చందానగర్ లో భారీ అగ్ని ప్రమాదం...



**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, మార్చి 13**
చందానగర్ లో గురువారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానిక అను ఫర్నిచర్ అండ్ ఎలక్ట్రానిక్స్ షోరూం లో భారీ మంటలు చెలరెగాయి. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం సంభవించినట్టు షోరూం యజమాని రమణారెడ్డి తెలిపారు. సెక్యూరిటీ గార్డ్ భోజనానికి వెళ్ళి వచ్చేలోపు పొగలు వస్తుండటం గమనించాడని, షట్టర్ తెరిచేలోపు పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయని తెలిపారు. కాగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ప్రమాదంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది.

# ఆర్టీఓ ఏజెంట్ కార్యాలయం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 23**
షాద్నగర్ పట్టణం భగీరథ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీఓ ఏజెంట్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేలా ఇలాంటి కార్యాలయాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం యాజమాన్యం కృష్ణ, రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ మాజీ ఎంపీటీసీ కాట్న శ్రీశైలం, నాయకులు రవి యాదవ్, పాష, సంతోష్, రమేష్, టి. రమేష్, వెంకటేష్, శేఖర్, రాకేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మార్చ్ 13:**
చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్ లో గల అను ఫర్నిచర్ భవనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోయిన విషయం తెలియగానే సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఏ ఎచైర్మన్ గాంధీ మాట్లాడుతూ అను ఫర్నిచర్ భవనం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధం అవడం దురదృష్టకరం అని, చాలా బాధాకరమైన విషయం అని, ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు కానీ, ఆస్తి నష్టం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు. ఎండకాలంలో అగ్నిప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని , కావున ప్రజలందరూ అప్రమత్రంగా ఉండలాని, వాణిజ్య భవనాలు, వ్యాపారస్తులు అగ్నిప్రమాదాలు సంభవించకుండా అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు అప్రమత్రంగా ఉండాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అధైర్య పడవద్దు అని , తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అను ఫర్నిచర్ అధినేత రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రఘుపతి రెడ్డి , రవీందర్ రావు, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నరేందర్ బల్లా, యశవంత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం






**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 13**
రక్తదానము ప్రాణదానంతో సమానమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.తెలంగాణ డైగ్నోస్టిక్ వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాని సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయాలని మనమందించే రక్తంతో ఎంతోమంది ప్రాణప్రయస్థితిలో ఉన్న వారిని కాపాడిన వాళ్లమవుతామని,ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ ల్యాబ్ టెక్నీషియన్స్ ని అభినందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్యా,ూఎజూ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ నందరం అశోక్, మాజీ కౌన్సిలర్ నందకిషోర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల వెంకటేష్,శివ చారి,దినేశ్ సాగర్,యువసత్తా లక్షణ్ ,ఎఝ జిల్లా ప్రెసిడెంట్ అరవింద్ చారీ ,షాద్నగర్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఐ రాజేష్,సెక్రటరీ ఏ.యాదయ్య,శివకుమార్, ఏ.అమర్,ఝ సభ్యులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## రామప్రభు ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ కాలనీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**తెలుగుజ్యోతి, మియాపూర్ మర్చి 13:**
మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ కార్యక్రమ నిర్వాహకుడు అట్టేపల్లి రామప్రభు సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మరియు వినోదాన్ని అందించేందుకు మ్యూజికల్ చైర్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్, ఫిల్ ది వాటర్ బాటిల్, తగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక ఆటలను నిర్వహించారు.పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.5,000 విలువైన గిఫ్ట్, రెండవ బహుమతిగా రూ.3,000 విలువైన గిఫ్ట్ ప్రకటించారు. అలాగే పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించారు.ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థకు మూలస్తంభాలని, వారి కృషి వల్లనే సమాజం సుస్థిరంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలకు గౌరవం, అవకాశాలు మరియు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణలో జయంశంకర్,విజయ్,శంకర్,సురేష్,బాబ్జి,చంద్రిక,సువీణ సింధూర,రాజేశ్వరి, మానస, ప్రీతి,అరుణ, సుమలత, నర్మద, మరియు ఎఫ్ సి ఐ కాలనీ, చిరంజీవి నగర్, అమన్ కాలనీ, ఎస్ ఆర్ ఎ స్టేట్స్, టి ఎన్ నగర్, పోట్లపల్లి రెసిడెన్సీ, హేమదుర్గ



అపార్ట్మెంట్స్ కమిటీ సభ్యులు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు, కాలనీ మహిళలు, పిల్లలు, నివాసితులు కలిసి భాగస్వామ్యం అయ్యారు.సుమారు 500 మందికి పైగా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

## జర్నలిజం రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న రజితకు ఘన సన్మానం




**తెలుగుజ్యోతి, జనగామ మార్చ్ 13:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనగామలో జరిగిన కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి మహిళలకు పిలుపునిచ్చారు. వివక్షతలేని సమాజం రూపొందాలని, మహిళలు ఐక్యంగా సమస్యల సాధన కోసం పోరాడాలని ఆమె కోరారు. టి ఎస్ యూ టి యూ ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మహిళాభ్యున్నతే సమాజ అభివృద్ధికి మూలమని, కాబట్టి మహిళలు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు సాగాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన 75 మంది మహిళలకు సన్మానం చేశారు. బచ్చనపేట రజిత శ్రీనువాస్ కు కూడా సన్మానం చేశారు. జర్నలిస్ట్ గా పనిచేస్తున్న ఆమె తన వంతు సహకారం అందిస్తున్న తీరు ప్రశంసనీయం.కార్యక్రమంలో టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు,



మదూరి వెంకటేష్, ఎఫ్ డబ్లు ఎఫ్ ఖరాష్ట్ర నాయకులు శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శులు కృష్ణ, శ్రీనివాస్ కృష్ణ మూర్తి, మహిళా విభాగం నాయకులు గూడ లలిత హిమబిందు, రోజా, మమత, నర్సమ్మ, కవిత, ఎలిజబెత్, మాధవి, నిరంజని, లతో పాటు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ చేగూర్ బీటీ రోడ్డుపై ప్రమాదకర గుంతలు ఎయిర్టెల్ కేబుల్ పనుల కోసం తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్లు పట్టించుకోని అధికారులు



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 13**
నందిగామ మండల పరిధిలోని తిమ్మాపూర్ నుంచి చేగూర్ వరకు ఉన్న బీటీ రోడ్డుపక్కన ఎయిర్టెల్ కేబుల్ వైర్ ఏర్పాటు పనుల కోసం తవ్విన గుంతలను కాంట్రాక్టర్లు అలాగే వదిలేసి వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకి అడ్డంగా, పక్కపక్కన తవ్విన గుంతలు పూడ్చకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా రాత్రి సమయంలో ఈ గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల బైక్లు జారి పడిన ఘటనలు కూడా జరిగినట్లు సమాచారం. సంబంధిత కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసిన తరువాత గుంతలను పూడ్చకుండా వెళ్లిపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను వెంటనే పూడ్చించి రహదారిని సురక్షితంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.





## వెంకమ్మగూడ గ్రామంలో 'ప్రజా ప్రణాళిక 99 రోజులు' కార్యక్రమందోమల నివారణ, డ్రైనేజీల పరిశీలన గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్

**తెలుగు జ్యోతి న్యూస్షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 13**
నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ అభివృద్ధి మరియు పరిశుభ్రత లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "ప్రజా ప్రణాళిక 99 రోజులు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు గ్రామంలోని డ్రైనేజీలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గోర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో డిప్యూటీ సర్పంచ్ వడ్డే యాదగిరి, వార్డ్ సభ్యులు గుండాల శ్రీను, మొగిలిగిద మీనా అశోక్, సునీత రాజు, గుండాల మనీలా రవి పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, ఆశ వర్కర్ జయమ్మ, గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు రూపమ్మ, అంగన్వాడి టీచర్ మణెమ్మతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.అలాగే గ్రామ యువకులు, పెద్దలు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోర్లపల్లి అశోక్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రమైన, ఆదర్శవంతమైన వెంకమ్మగూడ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు



## సంగారెడ్డి పురపాలక సంఘం కమిషనర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి పాలన, స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు.

**13 మార్చి తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి టౌన్ ప్రతినిధి.**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 90 రోజుల ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి టౌన్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఈరోజు మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ స్టేడియం మదిన చౌరస్తా సినిమా రోడ్డు ,శివాజీ నగర్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు మరియు ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు స్వచ్ఛత ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ కుమార్, మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్కే షఫీ ఆఫీస్, మున్సిపల్ కౌన్సిలర్లు ,మరియు మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేసినారు .








Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223